---

కుకు కుకు.. కుకు కుకు... కోకిలమ్మ పెళ్ళికి కోనంత పందిరీ...

చిగురాకుల తోరణాలు చిరుగాలీ సన్నాయి...

డుడుం డుడుం.. డుడుం డుడుం..

వసంతుడే పెళ్లికొడుకు వనమంతా సందడీ... పూలన్నీ తలంబ్రాలు పున్నమీ తొలిరేయి...

తుళ్ళి తుళ్ళి నిన్న మొన్న తూనీగల్లే ఎగిరిన పిల్లదానికొచ్చింది కళా.. పెళ్లి కళా....

తలపులన్ని వలపులైన.. చూపులు విరి తూపులైన పెళ్ళికొడుకు నవ్వితే కళ.. తళతళ...

పూలగాలితో రేగిన పుప్పొడి పారాణిగా... చిలక పాట నెమలి ఆట కలసి మేజువాణిగా... ॥ 2 ॥

అందమైన పెళ్ళికి అందరు పేరంటాలే... అడవిలోని వాగులన్ని ఆనందపు కెరటాలే....

కుకు కుకు.. కుకు కుకు... కోకిలమ్మ పెళ్ళికి కోనంత పందిరీ...

చిగురాకుల తోరణాలు చిరుగాలీ సన్నాయి...

కన్ను కన్ను కలుపుకున్న కన్నె మనసు తెలుసుకున్న కనుల నీలి నీడలే కధ... ప్రేమ కధా...

బుగ్గలలో నిగ్గుదీసి సిగ్గులలో చిలకరించి మొగ్గ వలపు విచ్చితే కధ... పెళ్లి కధ...

ఇరు మనసులకొక తనువై.. ఇరు తనువులకొక మనువై...

మనసులోని వలపులన్ని మల్లెల విరి పానుపులై...

ఇరు మనసులకొక తనువై.. ఇరు తనువులకొక మనువై...

మనసులోని వలపులన్ని మల్లెల విరి పానుపులై...

కలిసి ఉన్న నూరేళ్ళు... కలలుగన్న వెయ్యేళ్ళు... మూడు ముళ్ళు పడిన నాడు ఎదలు పూలు పొదరిళ్ళు...

కుకు కుకు.. కుకు కుకు... కోకిలమ్మ పెళ్ళికి కోనంత పందిరీ...

చిగురాకుల తోరణాలు చిరుగాలీ సన్నాయి... / డుడుం డుడుం.. డుడుం డుడుం..

వసంతుడే పెళ్లికొడుకు వనమంతా సందడీ... పూలన్నీ తలంబ్రాలు పున్నమీ తొలిరేయి...

www.telugulyrics.org